విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
సత్తుపల్లి ఆర్‌సి, సత్తుపల్లి టౌన్‌కు విలేకరులు కావలెను.
వివరాలకు : పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బ్యూరో
సెల్: 9182039525

తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 18, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# కబ్జాకోరల్లో కుర్నవల్లి ప్రభుత్వ భూములు



- బొందల గడ్డలను సైతం భోంచేస్తున్న కబ్జారాయుళ్లు
- పంట కాలువలు సైతం హంపట్
- హెచ్చరికలతో సరిపెడుతున్న అధికారులు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని విధంగా బిజెపి అభ్యర్థులు విజయం సాధించడంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఫలితాలు అనుకూలంగా వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

2 లో..

## భద్రాచలం అభివృద్ధిలో ఐదు పంచాయతీలు కీలకం



3 లో..

## ముక్కోటి మహోత్సవాలకు సర్వం సిద్ధం



4 లో..

## భద్రాచలం బిడ్జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2 లో..

భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) - భద్రాచలం వద్ద రెండవ బ్రిడ్జి నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం లో పర్యటించిన మంత్రి భద్రాచలం వద్ద నిర్మాణంలో ఉన్న రెండో వంతెన పనులను ఆయన పరిశీలించారు.

## ఖమ్మం పార్లమెంట్ ఎంపి బరిలో రంగాకిరణ్....?!

- బిజెపి ఆలోచనలే... ఆయనకు శ్రీరామరక్ష
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిజెపికి విస్తృత ప్రచారం
- రాష్ట్ర నాయకత్వం ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి



2 లో..

- కార్యకర్తల సమస్యలను పరిష్కరించేదెవరు?
- టిఆర్ఎస్ కార్యకర్తలకు దిక్కెవరు?
- పలు ప్రశ్నలకు సమాధానాల కోసం వేచి చూస్తున్న టిఆర్ఎస్ కార్యకర్తలు.

## ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎక్కడ?



4 లో..

# భద్రాచలం బిడ్జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని వేగవంతం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణం పనులు ప్రారంభించాలని సూచించారు. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాచలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుంచి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడుసార్లు తొలగించినప్పటికీ మీలో మార్పు రాలేదని అన్నారు. పనులను జాప్యం చేయడం తగదని వేగవంతం చేయాలని 2015లో తాను, గడ్కరీ తో శంకుస్థాపన చేయడం జరిగిందని అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు జరుగుతునే ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇంకా జాప్యం చేయక యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని తెలియజేశారు. రూ 90 కోట్ల మంజూరు చేశామని వాటిలో రూ 65 కోట్లు విడుదల కాగా రూ 58 కోట్ల పనులు పూర్తి చేశామని ఇంకనూ రూ 7 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు. వంతెనతో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని చెప్పారు. పిలర్స్ పూర్తి అయ్యాయినందున ఇంకా పనుల్లో జాప్యం చేయొద్దని చెప్పారు. సంబంధిత అధికారులు, ఏజన్సీలు సమగ్ర నివేధికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు. భద్రాచలం విచ్చేసిన సందర్భంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఫంక్షన్ హాలు ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. మంత్రితో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, ఎన్ హెచ్ ఈ ఈ యుగంధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్, ఆర్డిఓ మంగి లాల్, ఎన్ హెచ్ డి ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో కుర్నవల్లి ప్రభుత్వ భూములు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-పల్లె పట్నం అనే తేడా లేకుండా బరితెగించిన కబ్జారాయుళ్లు జాగా కనిపిస్తే పాగా వేస్తున్న ఘరానా మోసగాళ్ల కలికాలం ఇది.తమకున్న అంగ,ఆర్థిక,అధికార బలంతో తమ వ్యవసాయ భూముల ప్రక్కన ఉన్నటువంటి ప్రభుత్వ భూములను,ప్రభుత్వ పంట కాలువలను మాత్రమే కాకుండా దళిత బిడ్డలు తమ వారి శవాలను సమాధి చేసిన బొందల గడ్డలను సైతం భోంచేస్తూ సొమ్ము చేసుకుంటున్న"కుర్నవల్లి"భూ బకాసురుల పై "నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక కథనం:-మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కొంతమంది భూబకాసురులు ప్రభుత్వ స్థలాలను,రైతుల వ్యవసాయ భూములకు నీరు ప్రవహించే ప్రభుత్వ పంట కాలువలను,బొందల గడ్డలను సైతం యదేచ్చగా కబ్జా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.చివరికి తమ జేబులు నింపుకోవడానికి గ్రామంలోని దళితుల బొందల గడ్డలను సైతం తమ భూములంటూ ఆక్రమించుకొని సమాధులను సైతం తోడేస్తున్నారు.కొంతమంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని సుమారు నాలుగొందల మంది ఉన్న పాత హరిజనవాడలోని దళిత బిడ్డలు పూర్వం నుంచి తమ వారు ఎవరైనా మరణిస్తే గ్రామంలో ఉన్న ఏటి పక్కన ఉన్న ఇసుక భూమిలో తమ వారిని సమాధి చేసేవారమన్నారు.కానీ సుమారు రెండు సంవత్సరాల క్రితం నుండి ఒక సామాజిక వర్గానికి చెందిన రైతులు తమ వ్యవసాయ భూముల ప్రక్కన



గల ఇసుక భూమి కూడా తమదేనంటూ తమ బొందల గడ్డను సైతం ఆక్రమించుకోవడమే కాకుండా తమవారి సమాధులను సైతం తోడేసి ఆక్రమించుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో తాము చేసేదేమీ లేక నివాసముంటున్న ఇళ్ల స్థలం ప్రక్కనే తమ వారి శవాలను సమాధి చేస్తున్నామని అంటున్నారు.తమ దుస్థితిని మాజీ శాసనసభ్యులు అయినా సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్ళగా సమస్య పరిష్కరించాలని ఆయన అధికారులు ఆదేశించగా సర్వేలతో సరిపెట్టారే తప్ప సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.అంతేకాకుండా తమ గ్రామంలోని మరో కబ్జా రాయుడు తమ వ్యవసాయ భూములకు గ్రామంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించే సుమారు ఎకరం విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ పంట కాలువలను తమ వ్యవసాయ భూమి ప్రక్కన ఉందని పట్టపగలే తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని వారంటున్నారు.అతనిని చూసి మరి కొంతమంది రైతులు కాల్వలను పూర్తిగా ఆక్రమించుకున్నారని అంటున్నారు.ఇట్టి విషయాన్ని గతంలోనే రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా హెచ్చరికలతో సరిపెట్టారని వారంటున్నారు.వీటికి తోడు గ్రామంలోని వ్యవసాయ భూములకు సాగర్ నీరందించే కలకూడిమ మేజర్ సాగర్ కాల్వలను కూడా కొంతమంది కబ్జాదారులు కబ్జా చేశారని రైతులంటున్నారు.ఇలా కొంతమంది స్వార్థాలకు,ధన దాహానికి కబ్జా రాయుళ్ల కోరల్లో కుర్నవల్లి గ్రామం చిక్కుకుని నేడు విలవిలలాడుతోందని గ్రామస్తులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి హెచ్చరికలతో సరి పెట్టకుండా విచారణ జరిపి కబ్జారాయుళ్లపై కొరడా ఝుళిపించి వారి కోరల నుండి తమ గ్రామాన్ని విడిపించాలని రైతులు కోరుకుంటున్నారు.

# ఖమ్మం పార్లమెంట్ ఎంపి బరిలో రంగాకిరణ్....?!

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని విధంగా బిజెపి అభ్యర్థులు విజయం సాధించడంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఫలితాలు అనుకూలంగా వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని 6 నెలల కాలంలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా బిజెపి పార్టీ నుండి ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అధ్యక్షులు కెవి.రంగాకిరణ్ ఆసక్తి చూపుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, హోంశాఖ మంత్రి అమిత్‌షా, బిజెపి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిల ఆశీస్సులు, అండదండలతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో దిగేందుకు ఆయన ఇప్పటి నుండే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బిజెపి కేంద్ర కమిటీ ఆదేశాలతో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీని బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషిని ఆ పార్టీ నాయకులు అభినందించిన సంఘటనలు కూడా ఉన్నాయి. కాగా రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి జనసేన, బిజెపి పొత్తులో ఆయా పార్టీల అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడంతో ఆయా అభ్యర్థుల గెలుపు కోసం తనవంతుగా ఎంతగానో కృషి చేశారు. రాష్ట్రంలో ఎన్నికల హడావుడి ప్రారంభమైన నాటినుండి ఆ పార్టీ ఇచ్చిన ప్రనతి కార్యక్రమాన్ని మారుమూల గిరిజన గ్రామాల నుండి గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్ర పార్టీ నాయకత్వం దృష్టిలో రంగాకిరణ్ తనదైన ముద్రను వేసుకున్నారు. అంతేకాకుండా స్వతహాగా సేవకార్యక్రమాలు చేయడంలో కూడా ఆయనకు ఆయనే సాటిగా నిలిచారు. అలాగే మహిళల్లో రాజకీయ, సనాతన ధర్మాన్ని నెలకొల్పేందుకు లక్షదీపోత్సవ కార్యక్రమాలను నిర్వహించి వారిలో చైతన్యాన్ని నింపారు. కరోనా వంటి మహమ్మరి సమయంలో ఆయన ఆ మహమ్మరికి ఎదురు నిలిచి ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు ఇతర వస్తువులను కూడా అందించి ప్రజల్లో కూడా చెరగని ముద్ర వేసుకున్నా,రు. మరో 6 నెలల కాలంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తుండటంతో ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటి నుండి రాష్ట్ర పార్టీ నాయకుల అండదండలతో పాటు ఆ నియోజకవర్గంలో ప్రచారం కొనసాగిస్తున్నారు. రంగాకిరణ్ ఆశించిన విధంగా పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధిస్తానన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

# మండలంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న యంఎల్ఏ జారే



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాలలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని శుభకార్యాలు జరుపుకుంటున్న నూతన జంటలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బాలరాజుగూడెం గ్రామంలో ఉపాధ్యాయుడు కొమరం కృష్ణ కుమార్తెల ఓణీల వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే మల్కారం గ్రామంలో దారా రాజ్‌కుమార్ దంపతుల కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం సుధాపల్లి గ్రామంలోని జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదరులతో పాటు భారీ కేకును కట్ చేశారు. ఈ దిశలోనే మల్కారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దాది పున్నమ్మ, కాంగ్రెస్ కార్యకర్త నూతలపాటి శివ సతీమణి అనారోగ్యంతో ఉండటంతోఆమెను పరామర్శించారు, ముద్దులగూడెం గ్రామంలో జరుగుతున్న కడపవారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుచ్చుబండ గ్రామానికి చెందిన కోలా వారి ఓణీల వేడుకల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధర్‌రావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సీనియర్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, వార్డు సభ్యులు పగడాల రాంబాబు, చామర్తి గోపిశాస్త్రి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, ఎర్ర గొర్ల రాధాకృష్ణ,ఎర్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు ప్రసాద్, చిన్నంశెట్టి యుగంధర్ , ఎంపీటీసీ నాయుడు శ్రీను,గుర్రం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం అభివృద్ధిలో ఐదు పంచాయతీలు కీలకం

**-త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం**
**-వ్యవసాయ శాఖ మార్కెటింగ్ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )-** భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఆదివారం ఐటిసి విశ్రాంతి భవనంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు, భద్రాచలం అభివృద్ధికి బిపిఎల్ ద్వారా సిఎస్ఆర్ నిధులు కేటాయింపు, సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు మంజూరు, భూ సేకరణ, పోడు సమస్య, జిల్లాలో శాంతి భద్రతలు పరిస్థితులు, ఆంధ్రలో కలిసిన 5 పంచాయితిలు తిరిగి తెలంగాణలో విలీన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ డాక్టర్ వినీత్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాచలం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పనులు వాటి పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి నివేదికల రూపొందించాలని చెప్పారు. జిల్లాకు సంబంధించి శాంతి భద్రతలు, రెవెన్యూ, గోదావరి, ఇసుక రవాణా, వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులను ఈ సీజన్ లో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు, పోడు భూములు, భూ సమస్యలు, అన్ని శాఖల పెండింగ్ పనులు, మధ్యలో ఆగిపోయిన పనులు సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. పరిపాలనలో నిర్లక్ష్యం, అలసత్వం, అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అన్ని శాఖలను బలోపేతం చేయాలని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు గిరిజన ప్రాంతమని, గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్న జిల్లా అని ప్రభుత్వం చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలని మంత్రి స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి ఐటిసి నుండి సిఎస్ఆర్ నిధులను ప్రతి ఏటా రూ 2.50 కోట్లను జిల్లా కలెక్టర్ కు అందచేయాలని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి మన రాష్ట్రంలో విలీనం చేయడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిలో ఐదు పంచాయతీలు చాలా కీలకమని చెప్పారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి ఎలాంటి సమస్యలు రావొద్దని చెప్పారు. రామాలయం అభివృద్ధితో భద్రాచలం పట్టణ అభివృద్ధికి పట్టణంలోని రహదారులను, డివైడర్లు ఏర్పాటు తదిరత ఏర్పాట్లు కు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఘన ఆత్మీయ సమ్మేళనం



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం 1980, 82 ఎంపీసీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా వైభవోపేతంగా జరిగింది. 42 సంవత్సరాల క్రితం ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆనాడు వారికి చదువు చెప్పిన గురువులైన ఆచార్యులు గోజ లక్ష్మణరావు, రాధాకృష్ణలు సతీ సమేతంగా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు 42 సంవత్సరాల క్రితం చదివిన ఎంపీసీ విద్యార్థులలో పదిమంది చనిపోగా ఆనాటి గురువులలో ఆరుగురు చనిపోవడంతో వారినందరిని స్మరించుకొని కార్యక్రమం లో ఘన నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు అయిన ఆచార్యులు రాధాకృష్ణ, గోజ లక్ష్మణరావు, భాను ప్రకాష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ నిర్వాహకులైన నాగేందర్, రాజేంద్రప్రసాద్, రామచందర్,వ్యామసాని రవి, వినోద్ కుమార్, బైరి కుమారస్వామి, సాలార్ బేగ్, కనగాల శ్రీనివాసరావు,తదితరులు మాట్లాడుతూ ఆనాడు ఎంపీసీ ద్వితీయ సంవత్సరంచదివిన 55 మంది విద్యార్థులలో 38 మంది విద్యార్థులుగా ఉన్న వారు నేడు అండర్ మేనేజర్, మేనేజర్, ఎస్టేట్ ఆఫీసర్స్, బ్యాంకు మేనేజర్, టీచర్స్ లెక్చరర్స్ సూపర్నెంట్స్ కండక్టర్స్ లాంటి ఉద్యోగం చేస్తున్న వారు ఉన్నారని,సొంత వ్యాపారాలతో ఉన్నత స్థాయికి చేరుకున్న వ్యాపార దిగ్గజాలు సైతం నేడు ఈ కార్యక్రమానికి విచ్చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆనాడు గురువులు చెప్పిన చదువు భవిష్యత్తులో మాకు ఎంతో ఉపకరించిందని క్రమశిక్షణతో గురువులు నేర్పిన విద్యా పునాది వల్లనే భవిష్యత్తు బంగారు మయంగా మారిందన్నారు. గురువును బ్రహ్మతో విష్ణుతో ను పోల్చడం నూటికి నూరు శాతం కరెక్టేనన్నారు. క్రమశిక్షణతో ఆనాడు గురువులు చెప్పిన విద్య వల్లనే 80 శాతం మంది విద్యార్థులు ప్రయోజన కారకులయ్యారని, తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదలను ఎట్లయితే ఆశిస్తారో గురువులు సహితం అంతకంటే తక్కువ కాకుండా ఎక్కువ అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటారని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.



అనంతరం ముఖ్య అతిథులైన ఆచార్యులకు పూలదండలు వేసి శాలువా కప్పి పాదాభివందనం చేస్తూ ఆశీస్సులు అందుకున్నారు. పూర్వ విద్యార్థులకు ఆచార్యులు జ్ఞాపికలను అందించారు. పూర్వ విద్యార్థులందరూ తమ భార్య పిల్ల తో రావడం తాము ఉన్న పరిస్థితి ని వివరించడంతో కార్యక్రమం ఆహ్లాదంగా మారింది. అనంతరం ముఖ్య అతిథులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బానాల మురళీకృష్ణ, షేక్ అబ్దుల్లా, విటిసి ఆఫీసర్ మహేష్, డి శ్రీనివాస్,కే విజి కృష్ణ, నందు, నామా నాయక్, నాగేశ్వరరావు, వెంకట రాజం, రాంబాబు, భోగ సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

# అత్యంత వైభవంగా సుదర్శన హెూమం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం సందర్భంగా సుదర్శన హెూమం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు సుదర్శన హెూమం జరిపించి హెూమం ప్రత్యేకత, వ్యాఖ్యానం, ప్రవచనాలు, వివరించారు. గౌళ్ళ పుల్లారావు- సక్కుబాయి, అన్నపరెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల మాజీ ఉపాధ్యాయులు మెదూరి కోటేశ్వరరావు, అరుణ, దంపతులు హెూమంలో పాల్గొని ఆవు నెయ్యి, సమిధులను సమర్పించారు. హెూమం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పివి రమణ మాట్లాడుతూ ఆలయంలో ప్రతినెల శ్రవణ నక్షత్రం సందర్భంగా సుదర్శన హెూమం నిర్వహిస్తున్నామని, హెూమములో పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది 8008184555, 9701951243,9849727108,ను సంప్రదించాలన్నారు.

# నంది అవార్డ్ గ్రహీత పూసం రవికుమారికి సన్మానం



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో సమాజ సేవకురాలు, హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ పూసం రవికుమారిని గ్రీను భద్రాద్రి అధ్యక్షులు పర్యావరణ ప్రేమికులు, సమాజ సేవకులు, అంకిత భావంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ఎన్నో అవార్డులో అందుకున్న డాక్టర్ గోళ్ళభూపతి రావు ఆధ్వర్యంలో గ్రీన్ భద్రాద్రి ప్రతినిదులు , హ్యూమన్ రైట్స్ ప్రతినిదుల తో కలసి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి రాష్ట్ర ప్రభుత్వ అవార్డ్ గ్రహీత లయన్ డా, గోళ్ల భుపతి రావు అధ్యక్షత వహించారుగా అతిథులుగా డా,విజయ రావు, శ్రీనివాసరావు హజరైయ్యారు. గ్రీన్ భద్రాద్రి అద్యక్షులు బి.రాంబాబు, కృష్ణార్జున రావు, లయన్ గాదె మాధవ రెడ్డి, తిరుమల రావు, పుల్లరావు, జింద, మురళి, వీధుల రాంబాబు, గాయకులు చలం, పెద్దిరాజు, అశోక్, ఏ బి ఎన్ శ్రీనివాస్, లు పాటలు పాడారు. ఈ స%శీ%దర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మరెన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.నంది అవార్డ్ వచ్చినందుకు ఆయన అభినందలు తెలియచేశారు. సన్మాన గ్రహీత పుసం రవికుమారి మాట్లాడుతూ తనను సన్మా నించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు కృత్ఞతలు తెలియచేశారు.

# డిఎస్.నాకారా... ఆలోచన ఫలితమే "పెన్షన్"...

**- డిసెంబర్-17 పెన్షనర్స్‌డేగా గుర్తింపు**
**- పద్దెనిమిది మంది పెన్షనర్లకు సన్మానం**
**- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈ.జి.ఆర్.వెస్లీ**




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వ సివిల్ సర్వీస్‌లో పనిచేసి 1977లో రిటైర్ అయిన డిఎస్.నాకారా ఆలోచన, నిబద్దత, కృషి ఫలితంగానే రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్స్ అందుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు ఈజిఆర్.వెస్లీ పేర్కొన్నారు. ఆదివారం జాతీయ పెన్షనర్స్‌డే సందర్భంగా జిల్లా కార్యాలయంలో వెస్లీ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972 నుండి 1982 వరకు విశ్రాంత ఉద్యోగుల పక్షాన పదేళ్ళపాటు న్యాయస్థానంలో డిఎస్.నాకారా సుధీర్ఘ పోరాటం చేశారన్నారు. ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయయూర్తి జస్టిస్ వై.వి.చంద్రచూడ్ 1982, డిసెంబర్-17న తుది తీర్పు ఇచ్చిన ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. ఆనాటి నుండి ప్రతి ఏడాది డిసెంబర్-17 ని పెన్షనర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కుమారస్వామి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ కొత్తగూడెంలో వైద్య కళాశాల రావడం వలన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యంతో పాటు 16 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సౌకర్యాలను పెన్షనర్లు అందరూ ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం 18 మంది పెన్షనర్లను, అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ సర్వీస్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, జిల్లా బాధ్యులు డిఆర్.ప్రసాద్‌రావు, ఎన్‌ఎస్.అజరయ్య, మోహన్‌రావు, నారాయణరావు, పార్వతికుమారి, తిరుపాలు, నిజాముద్దీన్‌లతో పాటు 9 మండల కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ముక్కోటి మహోత్సవాలకు సర్వం సిద్ధం







**-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల....**

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్) - ముక్కోటి మహోత్సవాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆదివారం దేవాలయం వద్ద ముక్కోటి మహోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలం విచ్చేయభక్తుల సౌకర్యార్థం టికెట్లు ఆన్లైన్ ద్వారా విక్రయిస్తున్నట్లు చెప్పారు. భక్తులు వచ్చినట్లు ఆన్లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. 22న గోదావరిలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం, 23న జరుగు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్టార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సెక్టారులో ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా రోడ్లపైకి వచ్చిన దుకాణాలను తొలగించాలని ఆమె సూచించారు. అనంతరం సెక్టారులను పరిశీలించి దేవస్థానం అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు ఒక గంట ముందుగానే వారికి కేటాయించిన సెక్టారులకు చేరుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆ రెండు రోజులు పాటు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని భక్తులు గమనించి అధికారి యాత్రంగానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామనుజాచార్యులు, ఆర్డిఓ మంగీలాల్, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మీ, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎక్కడ?.



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్)** - తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి కేసీఆర్ ఆధ్వర్యంలో పదేళ్ళపాటు పాలించిన బి.ఆర్.ఎస్ పార్టీకి ఇల్లందులో పార్టీ కార్యాలయం లేకపోవడంతొ కార్యకర్తలకు దిక్కే లేకుండా పోయింది. ఈ నెల 3 కు ముందున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇసుకేస్తే రాలని జనంతో 33 పువ్వులు 66 కాయలుగా వర్ధిల్లింది. ఇల్లందు నియోజకవర్గంలో కేంద్ర బిందువుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని తానై వ్యవహరించిన ఎమ్మెల్యే హరిప్రియ భర్త హర్సింగ్నాయక్ డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఇల్లందులో జాడ లేకపోవడంతో బిఆరెస్ కార్యకర్తలు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. 2014 నుండి 2018 వరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా వున్న కోరం కనకయ్య, 2018 నుండి 2023 వరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా వున్నహరిప్రియ హరిసింగ్ నాయక్ ఉన్నప్పటికీ ఇల్లందు కేంద్రంలో శాశ్వతమైన బిఆర్ఎస్ పార్టీకి చెందిన బిల్డింగును నిర్మాణం చేయలేకపోవడంతో నేడు బిఆర్ఎస్ చోటా మోటా నాయకులకు కార్యకర్తలకు నిలువ నీడ లేకుండా పోయింది. ఇల్లందులో జెకె సీఈఆర్ క్లబ్బు ప్రక్కన ప్రజాభవన్ కట్టించారె కానీ అలాంటి సింగరేణి స్థలాల్లో సింగరేణి యాజమాన్యం పర్మిషన్తో మంచి స్థలంలో బిఆర్ఎస్ పార్టీకి శాశ్వత భవన నిర్మాణం చేయలేకపోవడంతొ నేడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నిలువ నీడ లేకుండా పోయింది. నిత్యం వందలాది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కళకళలాడిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పరిసర ప్రాంతం బోసిగా మారిపోయింది. ఎన్నికలలో గెలుపు ఓటములు శాశ్వతం సహజమని తెలిసినప్పటికీ ఎమ్మెల్యేగా వ్యవహరించిన నాయకులు వందలాది వేలాది కోట్ల రూపాయలను అభివృద్ధి పనులకు తీసుకొచ్చారే కానీ ఇల్లందు నియోజకవర్గ కేంద్రమైన ఇల్లెందులో టిఆర్ఎస్ పార్టీ బలమైన పార్టీగా ఏర్పడిన దరిమిలా పార్టీ కార్యాలయాన్ని ఏర్పరచకపోవడం శోచనీయమని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. పది కాలాలపాటు పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలు ప్రస్తుతం ఎక్కడికి పోవాలి?ఎవర్ని కలవాలి? వారిని ఓదార్చే నాయకుడు ఎవరు?ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్పాలో తెలియని అయోమయ పరిస్థితిలో బిఆర్ఎస్ పార్టీ ఉంది. ఇల్లందు టిఆర్ఎస్ పార్టీలో అన్ని తానై కార్యకర్తలకు, చోటా మోటా నాయకులకు భరోసానిచ్చి కాపాడే ద్వితీయ స్థానం నాయకులను తయారు చేయలేకపోవడం, తొక్కేయడం ఎదగకుండా చూడడం లాంటి కార్యక్రమాలే సరిపోయాయి. దీంతో ఇల్లందు కేంద్రంలో బిఆరెస్ పార్టీ ద్వితీయ స్థానం నాయకులే కరువైపోయారు. బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు ఎమ్మెల్యేలుగా పదికాలాలపాటు అధికారం చలా ఇస్తున్నప్పుడు ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్,టిడిపి, సిపిఐ సిపిఎం న్యూడెమోక్రసీ ప్రజాపంద పార్టీలు తమ క్యాడర్ను కాపాడుకుంటూ నిత్యం తమ తమ పార్టీల కార్యాలయంలో ఉంటూ వచ్చి పోయే కార్యకర్తలకు చోటామోటా నాయకులకు ఓదార్పునిచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నటువంటి పరిస్థితి గమనార్హం. ఇలాంటి నేపథ్యాన్ని వదిలి బి ఆర్ ఎస్ పార్టీ మాజీఎమ్మెల్యే హరిప్రియ, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హర్సింగ్ నాయక్ దూరంగా ఉండి కార్యకర్తలకు కనపడకపోతే బి ఆర్ ఎస్ పార్టీ మరింత నష్టపోయే పరిస్థితి ఉంటుందనేది వారికి తెలియంది కాదు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారం ఎప్పుడూ చేతులు మారుతూనే ఉంటుంది. గెలుపు ఓటములను మామూలుగా తీసుకోవాలే తప్ప జీవితాలు మునిగిపోయాయి అని అనుకోవడానికి వీలు లేదు. ఈరోజు మనది కాదు రేపటిరోజు మనది అనే ఆశాభావంలో ఉంటేనే ఎప్పటికైనా మనగడ సాధించిన వారమవుతామని, సంకల్ప బలాన్ని ఎన్నడూ వీడవద్దని, కార్యకర్తలకు అండగా ఉండేందుకు ఓదార్పు ఇచ్చేందుకు ప్రస్తుతానికి ఎన్నో ఖాళీలుగా ఉన్న నెంబర్ వన్ సింగరేణి ఏ టైప్ క్వార్టర్స్ తీసుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని ఆశిద్దాం. పూర్వ వైభవాన్ని మరలా నెలకొలుపుతారని ఆశిద్దాం.

## ఐఎన్టీయూసీలోకి వలసల పర్వం.



ఇల్లందు టౌన్, సూర్య, (మేజర్న్యూస్) - ఐఎన్టియుసి ఇల్లందు డివిజన్ ఉపాధ్యక్షుడు లింగాల జగన్నాథం ఆధ్వర్యంలో సిహెచ్పి వర్క్ షాప్, ఏరియా స్టోర్ ఈ మూడు డిపార్ట్మెంట్లు పిట్ మీటింగ్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. ఐఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్నాయక్ హాజరై కార్మికుల శ్రేయస్సే తమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో హక్కులసాధన, సంక్షేమం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సిహెచ్పి నుండి ఐదుగురు కార్మికులు ముఖేష్, రాజశేఖర్, మహేష్ ఓవర్ మెన్, విజయ్కుమార్, కుమారి మేరీ, ఏరియా వర్క్ షాప్ నుండి ఫరీద్ ఈపీ ఆపరేటర్,కవిత,విజయలక్ష్మిలు స్వచ్ఛందంగా ఐఎన్టియుసి యూనియన్లో చేరారని, వీరికి రాష్ట్ర ఐఎన్టీయూసీ సెక్రెటరీ త్యాగరాజన్ కండువా కప్పి ఐఎన్టీయూసీలోకి ఆహ్వానించారని లింగాల జగన్నాథం తెలిపారు. ఇటీవల కేఓసి కోయగడ నుండి 16 మంది, ఇల్లందు జేకేఓసి నుండి 47 మంది, నేడు ఎనిమిది మంది ఐఎన్టీయూసీలోకి వచ్చారని తెలిపారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు వచ్చిన అనంతరం మరో 40 మంది ఇల్లందు జేకే ఓసి నుండి ఐ.ఎన్.టి.యు.సిలోకి చేరుతారని ఇల్లందు ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా అధ్యక్షులు లింగాల జగన్నాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కే.మహిముద్, కుమార్సింగ్, కోటిరెడ్డి, జే.వెంకటేశ్వర్లు,జి.శ్రీనివాస్, ఎండి.అన్వర్, బి.చంద్రశేఖర్, నాగేశ్వరరావు, దర్యాసింగ్, ఆనంద్, సమ్మయ్య, పి.వెంకటేశ్వర్లు, సృజన్, ఎల్.ఈరియా, ఎల్.వీరన్న, ఈ.పవన్కుమార్, కే.లక్ష్మణ్, సమ్మయ్య, రమేష్సింగ్, కొండేటి చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

## హరి హర క్షేత్రంలో ఘనంగా మహా పడిపూజ



**-పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్) - జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన ఇల్లందులో నెలకొన్న హరిహర క్షేత్రంలో మహా పడిపూజ ఆలయ చైర్మన్ లోద్ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ పడిపూజ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఈవో సూర్య ప్రకాష్రావు, ఆలయ అభివృద్ధి ప్రదాత కొప్పురావూరి భాస్కరరావు పాల్గొన్నారు. ఈ పడిపూజ కార్యక్రమాన్ని ప్రదీప్ గురుస్వామి నిర్వహించగా భజన కార్యక్రమం గణేష్ గురుస్వామి నిర్వహించారు. భజన కార్యక్రమం ఆధ్యాంతం భక్తులను పరవశింప చేసింది. ఈ పడిపూజ కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా మారు మోగిపోయింది. శబరిమలై పోయే అయ్యప్పస్వామి భక్తులకు నిత్యం అన్నప్రసాదాన్ని లోద్ కృష్ణ ఆధ్వర్యంలో అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# రూ.2 కోట్లతో బండి పార్థసారథిరెడ్డి లైబ్రరీ ప్రారంభం



బండి చేయూత అభినందనీయం:-ఎమ్మెల్యే మట్టా

సూర్య ప్రతినిధి/సత్తుపల్లి మేజర్ న్యూస్:-సత్తుపల్లి పరిసర ప్రాంత విద్యార్థుల విద్యార్థులు నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలనే తపనతో రూ.2 కోట్ల వ్యక్తిగత నిధులతో లైబ్రరీ నిర్మించినట్లు ఎం.పీ, హెటిరో డ్రగ్స్ చైర్మన్ డా.బండి పార్థసారథి రెడ్డి తెలిపారు.ఈ ప్రాంత విద్యార్థులు,యువత బంగారు భవిష్యత్తు కోసం తాను ఎప్పుడు సహకరిస్తానంటూ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ తో కలిసి ఆధునిక హంగులతో నిర్మించిన గ్రంథాలయాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యను అభ్యసించిన చోటే గ్రంథాలయం నిర్మించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు.ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 12 కుంటల ప్రభుత్వ స్థలాన్ని అప్పటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వం ద్వారా కేటాయింపు చేశారనీ గుర్తు చేశారు.సండ్ర ఇచ్చిన ప్రేరణ,చూపిన చొరవ తోనే త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు.ౕ ౦ండంతస్తులుగా,విశాలమైన కాన్ఫరెన్స్ హాళ్లను,డిజిటల్ టెక్నాలజీ తో కూడిన గ్రంథాలయాన్ని ఈ ప్రాంత విద్యార్థులకు, యువతకు అందిస్తున్నానన్నారు.పోటీ ప్రపంచంలో రాణించే యువత కోసం అవసరమైన గ్రంథాలను సమకూర్చామన్నారు.గ్రంథాలయ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు తెలిపారు.ఉన్నత విద్యా వంతులు,ఎం.పీ.బండి పార్థసారథి రెడ్డి చేయుత అభినందనీయం అని ఎమ్మెల్యే మట్టా రాఘమయి ప్రశంసించారు.మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఆధునిక హంగులతో తరతరాల విజ్ఞాన సంపదను,భావితరాలకు ఈ గ్రంథాలయం ద్వారా అందుతాయన్నారు

సత్తుపల్లికి గ్రంథాలయాన్ని ఆధునిక దేవాలయంగా అందించటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తో పాటుగా పలువురు ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్ 17%వ్రా% 01: ఎమ్మెల్యే రాఘమయితో కలిసి లైబ్రరీ నీ ప్రారంభిస్తున్న ఎం.పీ బండి పార్థసారధి రెడ్డి

# కామేపల్లి లో కన్నుల పండుగ గా గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

-నాటి గురువు నరసింహారావుకు పూర్వ విద్యార్థులు ఘన సన్మానం- పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటాం కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు.1974-75 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పైకి వచ్చి తాము చదువుకున్న పాఠశాలలోనే కలిసికట్టుగా ఆనందోత్సవంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.చాలాకాలం తర్వాత కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. వ్యక్తి గత పరిచయం,కుటుంబ పరిచయం జరుపుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులు కుటుంబాలతో సహా బ్రేక్ఫాస్ట్ చేసుకుని మరి మధ్యాహ్నం భోజనం కలిసి చేసి ,అప్పటి మాస్టర్ అయినటువంటి నరసింహారావు కు పూలతో స్వాగతం పలుకుతూ , దుస్సాలువతో ఘనంగా సన్మానించుకోవటం జరిగింది. ప్రస్తుత హేడ్మాష్టర్ శైలజ ని సన్మానించడం జరిగింది. గోల్డెన్ జూబ్లీ వేడుకలకు 1974-75 సంవత్సరం పూర్వ విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి కార్యక్రమంను విజయవంతం చేసిన వారిలో కడవెండి శ్రీనివాస్,రాయల సత్యనారాయణ,గోవిందం రామకృష్ణ,కామ సర్వయ్య, తడికమల్ల బిక్షమయ్య,శ్రీరంగం మాధవరావు, నల్లమోతు కోటేశ్వర రావు ఉన్నారు.

పూర్వ విద్యార్థిని విద్యార్థులు కుటుంబాలతో వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. తొలుత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత జీవన విధానాన్ని కూడా చేస్తున్న వృత్తులను బట్టి ఒకరిని మరొకరు అడిగి తెలుసుకుని ఆత్మీయతను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పునఃశ్చరణ తరగతులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

మదిర డివిజన్ పరిధిలోని ప్రభుత్వ షెడ్యూల్ కులంల బాలుర మరియు బాలికల ప్రత్యేక వసతి గృహంలో గృహములలో పదోతరగతి విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రేరణ తరగతులు ఈ రోజు ప్రభుత్వ బాలికల వసతి గృహం వైరా నందు నిర్వహించడమైనది. కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన ను మధిర డివిజన్ ఎ సి డి ఓ కొత్త వెంకటేశ్వరరావు గారు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ భవిష్యత్తుకు పదోతరగతి పునాది లాంటిదని చెప్పడం జరిగింది. విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు చెప్పే ముఖ్యమైన విషయాలను శ్రద్ధగా విని పదో తరగతి ఉత్తీర్ణతలో 100% రిజల్ట్ తో లోని వసతి గృహాలు ముందుండాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా షెడ్యూల్ కులంల ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి విషయపరిజ్ఞానంపై సబ్జెక్టుల అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ఉత్తేజపరిచినారు. ఈ కార్యక్రమాన్ని పదో తరగతి విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని 100% ఉత్తీర్ణులతో ఉత్తీర్ణతతో షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ జిల్లా లో అగ్రస్థానంలో ఉండాలని చెప్పడం జరిగింది. ఈ పునచరణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు సైన్సు ఆంగ్లం మాథ్స్ హిందీ సైకాలజీ సబ్జెక్టులను విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించుటలో మెలకులు ను నేర్పించినారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్లోని 14 వసతి గృహాల సంక్షేమ అధికారులు సత్తుపల్లి డివిజన్లోని ఇద్దరు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొనడం జరిగింది.వసతి గృహా సంక్షేమ అధికారులైన మెట్టు వీరన్న, జంగం వేణు తేజవత్ దశరథ్ బేగం ,హసీనా, కృష్ణవేణి ,శ్రీధర్ సలీం, ప్రభాకర్ ,మల్లారెడ్డి కృష్ణవేణి ,వరలక్ష్మి మరియు ధనలక్ష్మి మరియు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# జాతీయస్థాయి కరాటే పోటీలలో ప్రథమ స్థానం సాధించిన సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి.



సూర్య ప్రతినిధి/సత్తుపల్లి మేజర్ న్యూస్:-విజయవాడలో జరిగిన 14వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2023లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి డి హర్షిత్ ( 4వ తరగతి )4వ కట్టా విభాగం లో ప్రథమ స్థానం సాధించి కప్పు,మెడల్ మరియు సర్టిఫికెట్ను ద్రోణారత్న అవార్డు గ్రహీత,యు బ్రహ్మానందరావు మరియు కరాటే మాస్టర్ల చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది.ఇంతటి ఘనవిజయం సాధించిన మా విద్యార్థి హర్షిత్ కు టాలెంట్ స్కూల్ కరెస్పాండంట్ పులి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# గిరిజనులపై దౌర్జన్యాలు ఆపి..పట్టాలు ఇప్పించండి



సూర్య ప్రతినిధి /సత్తుపల్లి మేజర్ న్యూస్ :-పోడు భూములను సాగు చేసుకునే గిరిజనులపై దాడులు చేస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ నాయకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను కోరారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుమ్మల నగర్ గిరిజన పోడు సాగుదారులు చెరుకుపల్లి పంచాయతీలో గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని,ఈ భూములలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా చొరబడి ఇబ్బంది పెడుతున్నారన్నారని ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేశారు.40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూముల్లో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం చేసి గిరిజనుల పై అక్రమంగా కేసులు పెట్టి,ఇబ్బంది పెడుతున్నారని,గత లో బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఈ భూమిని అక్రమంగా ఫారెస్ట్ అధికారులు అక్రమంగా స్వాధీన పరుచుకొని ఇబ్బంది పెట్టారని,అయినప్పటికీ గత్యంతరం లేక దాన్ని వదలకుండా పోడు సాగు చేసుకుంటున్నామంటు గిరిజనులు వాపోయారు.ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ,గడ్డం కృష్ణయ్య,ధారబోయిన తదితరులు పాల్గొన్నారు.....

# చిన్నారిని ఆశీర్వదించిన డా.కోట.

**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర నియోజకవర్గం బోనకల్ ఎస్సార్ గార్డెన్స్ లో జరుగుతున్న %శ్రీ% చిరునోముల గ్రామానికి చెందిన బీరెల్లి వెంకటి మనుమడు అన్నప్రాసన వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, సర్పంచ్ చిలకా వింకటేశ్వర్లు, చంద్ర వెంకట్రావు, బండి వెంకటేశ్వర్లు, బాగం నాగేశ్వరరావు, తమ్మరపు బ్రహ్మయ్య, బీరెల్లి కృష్ణ, చిలకా శివ, రాములు నాయక్, కృష్ణ, ఊటుకూరి బాలకృష్ణ, బాజీ, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.....



# కామేపల్లి లో కన్నుల పండుగ గా గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**-నాటి గురువు నరసింహారావుకు పూర్వ విద్యార్థులు ఘన సన్మానం**
**- పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటాం**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. 1974-75 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పైకి వచ్చి తాము చదువుకున్న పాఠశాలలోనే కలిసికట్టుగా ఆనందోత్సవంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చాలాకాలం తర్వాత కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు.

వ్యక్తి గత పరిచయం, కుటుంబ పరిచయం జరుపుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులు కుటుంబాలతో సహా బ్రేక్ఫాస్ట్ చేసుకుని మరి మధ్యాహ్నం భోజనం కలిసి చేసి ,అప్పటి మాస్టర్ అయినటువంటి నరసింహారావు కు పూలతో స్వాగతం పలుకుతూ , దుస్సాలువతో ఘనంగా సన్మానించుకోవటం జరిగింది. ప్రస్తుత హేడ్మాష్టర్ శైలజ ని సన్మానించడం జరిగింది. గోల్డెన్ జూబ్లీ వేడుకలకు 1974-75 సంవత్సరం పూర్వ విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి

కార్యక్రమంను విజయవంతం చేసిన వారిలో కడవెండి శ్రీనివాస్, రాయల సత్యనారాయణ, గోవిందం రామకృష్ణ, కామ సర్వయ్య,

తడికమల్ల బిక్షమయ్య, శ్రీరంగం మాధవరావు, నల్లమోతు కోటేశ్వర రావు ఉన్నారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు కుటుంబాలతో వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. తొలుత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత జీవన విధానాన్ని కూడా చేస్తున్న వృత్తులను బట్టి ఒకరిని మరొకరు అడిగి తెలుసుకుని ఆత్మీయతను

పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న నాయకులు

**మండలంలోని బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతల పరామర్శ...**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 17) మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నేతలు ఆదివారం పరామర్శించారు. పాటిమీదిగుంపుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భుక్యా బిచ్చ నాయక్, రంగురాళ్లబోడుకు చెందిన భానోత్ సీతారాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి సంస్మరణ కార్యక్రమానికి టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, సర్పంచ్ గుగులోత్ పద్మమంగ్యా, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ (టోనీ), మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డ వెంకటేశ్వర్లు, గుగులోత్ భీముడు హాజరై బాధితకుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు. గాదెపాడు సర్పంచ్ కేళుత్ స్వప్న సూర్యకుమార్ మామ ఇటీవలే మరణించినారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి ని తెలిపారు. అదే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా మంగిలాల్ మాతృమూర్తి భూక్యా మోతి, రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి పరామర్శించి ఓదార్చినారు. పాతకమలాపురం చెందిన కొత్త వెంకటేష్ కు మిర్చికి పురుగు మందు పిచికారీ చేస్తుండగా కండ్లతో మందు పడి అస్వస్థతకు గురై నాడు అతనిని నాయకులు పరామర్శించారు. బాధిత కటుంబాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ ఫోన్లో పరామర్శించినారు. ఈకార్యక్రమాల్లో భూక్యా శంకర్ ప్రసాద్, మోతిలాల్ , హరి, తారాచంద్, గుగులోతు బాలకృష్ణ , సాంక్రియా, జామ్లా నాయక్, బన్సీ, వీరన్న, వీరస్వామి, ధరంసోత్ సూర్య, బద్య, లక్ష్మీనర్సు, బాసు, కేలోత్ పంతులు, గోబ్రియా, సురేందర్, సూర్య కుమార్, కృష్ణారెడ్డి భూక్య కాలియ ,మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# “నేత్రాలు”అవయలు”దానం






**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**
మారుతున్న కాలానుగుణంగా మన మరణానంతరం నేత్రాలతో పాటుగా అవయవాలను దానం చేయడం వలన వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా వైద్యరంగ అభివృద్ధికి తోడ్పడుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, జిఎంటి కోఆర్డినేటర్ యు. శ్యాంబాబు లు అన్నారు. లయన్స్ క్లబ్ గాట్ అంబాసిడర్ దారా కృష్ణారావు సత్తుపల్లి వాస్తవ్యులు వారి మాతృమూర్తి మహాలక్ష్మి( 84 ) మరణించగా నేడు మమత హాస్పిటల్కు వారి యొక్క అవయవాన్ని దానం చేయడం కొరకు వెళుతున్న సందర్భంలో స్థానిక మున్సిపాలిటీ సమీపమున వారి యొక్క మృతదేహానికి లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో నివాళులర్పించడమైనది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అవయవ దానాన్ని చేసే విధంగా ప్రోత్సహించాలని వారు అన్నారు. గతంలో ఆమె జీవించి ఉన్నప్పుడు ఎంతోమందికి అవయవ దానం గురించి అవగాహన కల్పించి వారి అవయవాలను వివిధ మెడికల్ కాలేజీలకు దానం చేయడం తో పాటుగా నేడు స్వయంగా వారి కుమారులు ఆ కార్యక్రమాన్ని చేపట్టడం మంచి పరిణామం అని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు జిఎంటి కోఆర్డినేటర్ యు..శ్యాం బాబు కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, పి.డి. జి దారా కృష్ణారావు లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి అధ్యక్షులు కృష్ణయ్య డి.సి జగన్మోహన్రావు, పమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రభుదాస్ దంపతులను ఘనంగా సన్మానించిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** ప్రతిష్టాత్మకంగాజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, ఇల్లందు నియోజకవర్గంలో కోరం కనకయ్య విజయం కోసం విశేష కృషి చేసిన కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన పాస్టర్ ప్రభుదాస్( దొడ్డిగర్ల కోటయ్య)ను పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకునే మంచి వ్యక్తి ప్రభుదాస్ కి సన్మానం జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, ఈ రాష్ట్రానికి మంచి జరగాలని, కాంగ్రెస్ పార్టీ గెలవాలని తన బాధ్యతగా భావించి,ప్రతి ఒక్కరిని చైతన్యపరచారని, ప్రభుదాసు దంపతులను ప్రత్యేకం గా అభినందించారు. పార్టీ గెలుపు కోసం, పార్టీ అధికారంలో రావడం కొరకు ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విజయం కొరకు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పాస్టర్ ప్రభుదాస్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖసొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జున రావు,మాజీ సర్పంచ్ బానోతునరసింహ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్, మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు ప్రభుదాస్ దంపతులను సన్మానించారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-తల్లాడ పరిధిలోని మిట్టపల్లి, అంజనాపురం గ్రామాల్లో జరిగిన శుభకార్యాలలో పాల్గొని చిన్నారులను స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ దీవించారు. మిట్టపల్లి గ్రామంలో జరిగిన పొట్రు రామకృష్ణ-దివ్య దంపతుల చిన్నారి సాయి వేద అన్న ప్రసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అందరూ అంజనాపురం గ్రామానికి చెందిన తిరుమలగిరి సురేష్ దంపతుల కుమార్తె జేస్వేన్ అన్న ప్రశ్న వేడుకలో పాల్గొని దీవించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుడు నాగేశ్వరరావు మృతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు సంగెపు నాగేశ్వరరావు (25) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడు కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొన్నారు. మృతదేహం ను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించిన నివాళులు అర్పించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రూ.5 వేల ఆర్థిక సహాయం ను అందించారు. అనంతరం అంత్యక్రియలలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యర్రబోయిన నర్సయ్య,ఉప సర్పంచ్ చిట్యాల రమేష్,శివ, సైదాబాబు తదితరులు పాల్గొన్నారు.నాగేశ్వరరావు మృతి వార్త తెలుసుకుని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం ను ప్రకటించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి





**జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో)ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ వార్డులలో పేషెంట్లకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. బాలింతలతో మాట్లాడి వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. పేషంట్లకు పెట్టే భోజనం అందుతున్నది, ఎలావుంది, వైద్యులు, సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులతో మాట్లాడి, సేవలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్, విధులందు సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు ఎక్కువగా వస్తారని, మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలన్నారు. ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యత నిచ్చి, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గందరగోళం నెలకొన్న సింగరేణి గుర్తింపు ఎన్నికలు

**- నేడు హైకోర్టులో వాదనలు**
**- ఈ నెల 27న ఎన్నికలు జరిగే అవకాశముందా...**
**- విస్తృత ప్రచార కార్యక్రమంలో కార్మిక సంఘాలు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య, (మేజర్‌న్యూస్) - గత ఆరేళ్ళుగా సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. ఎట్టకేలకు ఈ నెల 27వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయని కేంద్ర కార్మికశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఎన్నికల బరిలో నిలిచిన 12 కార్మిక సంఘాల నాయకులు విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయని ఆశించిన కార్మికవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ ఎనర్జీ సెక్రటరీ హైకోర్టులో ఎన్నికలు నిలిపివేయాలంటూ పిల్ వేయడంతో ఈ ఎన్నికలపై గంధరగోళం నెలకొంది. సింగరేణి ఎన్నికల్లో మరో పెద్ద ట్విస్ట్. ఎన్నికలను వాయిదా వేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కార్మిక సంఘాల మధ్య పోరు తారాస్థాయికి చేరడమే ఇందుకు కారణం.సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరిన తరుణంలో మరో ట్విస్ట్ తెరపైకి వచ్చింది. ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ తెలంగాణ ఇంధన శాఖ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం మారిన నేపథ్యంలో పోలింగ్ ఏర్పాట్లకు, సిబ్బంది నియామకానికి మరికొంత సమయం కావాలని కోరారు. పిటిషన్‌ను స్వీకరించిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. ఈ పిటిషన్ వెనుక ఎన్ఐటీయూసీ రాజకీయం ఉందని ఏఐటీయూసీ ఆరోపించింది. అయితే తాము చేసినవన్నీ చేసి పరువు తీస్తున్నారని ఏఐటీయూసీపై ఎన్ఐటీయూసీ నేతలు మండిపడ్డారు. దీనిపై ఇరువురు నేతలు విమర్శలు గుప్పించారు. వారి పరస్పర ఆరోపణలు ఎలా ఉన్నా.. తాజా పిటిషన్‌తో సింగరేణి ఎన్నికలు మరోసారి నీలినీడలు కమ్ముకున్నాయి. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయా? లేక మరో వాయిదా అనే చర్చ సింగరేణిలో నడుస్తోందా? అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఈ నేపథ్యంలో 27న జరగనున్న ఎన్నికలపై హైకోర్టు సోమవారం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా 2017లో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నాలుగేళ్ల క్రితమే నిర్వహించాల్సి ఉంది. అనేక కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి, ఎన్నికల నిర్వహణపై నాలుగేళ్లుగా హైకోర్టులో వివాదం నడుస్తోంది. యాజమాన్యం, ప్రభుత్వం, కార్మిక సంఘాలు వేర్వేరు కారణాలతో ఎప్పటికప్పుడు హైకోర్టును ఆశ్రయిస్తున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో జరగాల్సిన ఎన్నికలను కోర్టు జోక్యంతో అక్టోబర్ 30న నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు కార్మిక శాఖ కూడా ఎన్నికలకు సిద్ధమై సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల ప్రక్రియ కూడా కొనసాగింది. నామినేషన్లు, ఉపసంహరణలు, మార్కుల కేటాయింపు తర్వాత కొన్ని కార్మిక సంఘాలు మళ్లీ సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఆశ్రయించాయి. సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల మరియు ఎన్నికల నిర్వహణ కారణంగా, గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా వేయాలని అభ్యర్థించారు. డిసెంబర్ 27న మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఫుల్ బెంచ్ సూచించగా.. ఆర్ఎల్సీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసన్ ఎన్నికల ప్రక్రియను పునఃప్రారంభించినప్పటికి ఈ ఎన్నికలు జరిగేనా... లేదా.. వేచి చూడాల్సిందే...

# కార్మికులకు అండగా నిలుస్తున్న సిఐటియునీ గెలిపించండి

**- యాజమాన్యానికి తలొగ్గే వారికి బుద్ధి చెప్పండి**
**- ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటెయ్యండి**
**- సిఐటియు సీనియర్ నాయకులు జి.రాజారావు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి బొగ్గు బావుల వద్ద ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్ మీటింగ్‌లను ఆదివారం నిర్వహించారు. ఈ మీటింగ్లో సిఐటియు సీనియర్ నాయకులు రాజారావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా సిఐటియు యూనియన్ నీ గెలిపించాలని, సింగరేణి ప్రైవేటు పరం చేస్తున్న యూనియన్లను ఓడించేందుకు ప్రతి కార్మికుడు సిద్ధంగా ఉండాలని కోరారు. యాజమాన్యంకు తలొగ్గి, కార్మికుల జీవితాలను తాకట్టు పెట్టే సంఘాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సొంతింటి కల కోసం, సింగరేణిలో జరుగుతున్న అవినీతి కార్యకలపాలని అరికట్టేందుకోసం కృషి చేస్తున్న సిఐటియు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ని గెలిపించాలని కార్మికులను కోరారు. ఇప్పటివరకు అధికారంలో ఉన్న యూనియన్లు కార్మికుల హక్కులు కాలరాసే విధంగా సింగరేణి సంస్థను బొగ్గు బ్లాక్లుగా వేరుచేసి ప్రైవేటుపరం చేసే పద్ధతికి శ్రీకారం చుట్టాయన్నారు. కార్మికులు కష్టపడి తమ రక్తాన్ని చమట చుక్కగా చేసి శ్రమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు అండగా నిరంతరం సిఐటియు నిలబడిందన్నారు. ప్రైవేటీకరణను కార్మికుల హక్కుల కాపాడేందుకు సిఐటియు కృషి చేసిందని గుర్తు చేశారు. వేతన ఒప్పందాల విషయంలో కార్మికులకు న్యాయం చేసే విధంగా జేబీసీసీఐ సమావేశాల్లో గట్టిగా కోట్లాడి హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. కాబట్టి సీఐటీయూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నాయకులు వై వెంకటేశ్వరరావు, కే.రమేష్ బాబు, నాజర్, రామ్మూర్తి, డి.వీరన్న, భూక్య రమేష్, లిక్కి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దీపిక హైమావతి మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని బైరవునిపల్లి గ్రామదీపిక కడారు హైమావతి (50) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారు జామున మృతి చెందింది.మృతురాలికి భర్త, కుమారుడు,కుమార్తె ఉన్నారు.గ్రామంలో స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం ఆమె విశేషంగా కృషి చేశారు. మహిళలను ఆర్థిక స్వాలంభన దిశలో పయనించేందుకు రుణాలు ఇప్పించటం.రికవరి చేయటంలో ఐకేపీలో ప్రధాన పాత్ర ను పోషించారు.ఆమె మృతి విషయం తెలుసుకుని పలువురు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీటీసీ మరికంటి ఉమారాణి, సర్పంచ్ పెద్దపాక గురవమ్మ,వివిధ పార్టీల నాయకులు మల్లెబోయిన శ్రీనివాసరావు,పోలంపల్లి నాగేశ్వరరావు, మల్లెబోయిన ఉపేందర్, గోళ్ల శ్రీనివాస్,పెద్దపాక సైదులు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

# తెలుగు మహాసభల గోడపత్రికను ఆవిష్కరించిన పద్మశ్రీ దరిపల్లి రామయ్య

**- తెలుగు మహా సభలను విజయవంతం చేయండి**
**- లెనిన్ శ్రీనివాస్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

2024 జనవరి 5, 6, 7 వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో ఆంధ్ర సారస్వత పరిషత్ చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే 2వ అంతర్జాతీయ తెలుగు సభల గోడ పత్రికను పద్మశ్రీ, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య ఆదివారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నతంగా వెలిగేందుకు చర్చలు, కవితా గోస్టులు, నృత్య ప్రదర్శనలు, కళ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. తెలుగు భాషాభిమానులు కవులు, రచయితలు, పరిశోధకులు పాల్గొనే ఈ సభలకు ప్రముఖులు హారవుతారని లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. మూడురోజుల పాటు పండుగ వాతావరణంలో జరిగే ఈ మహాసభల్లో తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, పరిశోధకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కవులు, రచయితలు భారతి శ్రీనివాస్, రేళ్ళ శ్రీను, శోభనాద్రి, గుడిసె వంశీ భార్గవ,

# దుర్గా విరించి హాస్పిటల్ లో హార్ట్ డయాబెటిక్ ప్యాకేజీ కార్యక్రమ విజయవంతం



**రఘునాథ పాలెం సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 17 ఖమ్మం నగరం దుర్గా విరించి హార్ట్ అండ్ డయాబెటిక్ హాస్పిటల్ వారి లెనిన్ నగర్ ఎన్ఎస్ టి రోడ్ ఖమ్మంలో గల హార్ట్ మరియు డయాబెటిక్ ప్యాకేజీ క్రిస్టమస్ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి న్నాము ఖమ్మం జిల్లా పరిసర ప్రాంత ప్రజలు ఈయొక్క హార్ట్, డయాబెటిక్ ప్యాకేజీని 150 మంది పరీక్ష లు చూయించుకోన్నారు డాక్టర్ గుదిగొండ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు షుగర్ లెవెల్స్ గుండె బిపి తప్ప కుండా పరీక్షలు చేయించుకోవాలి.ఇప్పుడు తింటున్న ఆహారం అలవాట్లు వల్ల బిపి షుగర్ లెవెల్స్ గుండె పోటు వచ్చే అవకాశం ఉంది కనుక అందరూ ప్రతి నెల పరీక్షలు చేయించుకోవాలి .అర్యోగం కాపాడుకోనే భాద్యతలు అందరి పై ఉందన్నారు కవున ఈసీజీ టు డి, ఈసిహెచ్ఓ, ఎఫ్ బిఎస్/ప్లంబు. లిపిడ్ ప్రొఫైల్ డాక్టర్ కన్సల్టేషన్ రూపాయలు 2500 విలువగల పరీక్షలు కేవలం 599 రూపాయలకు తక్కువ ప్యాకేజీ కే ఏర్పాటు చేసినాము ప్రజలు నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్ రెడ్డి, యండి. డాక్టర్ ప్రణయ్ యంయస్ హాస్పిటల్ సిబ్బంది వెంకటారావు కరుణాకర్, కొండ వెంకట్, ప్రవీణ్, శివ, చంటి గోపి, సౌజన్యం, ఉమా, రజినీ రజిత ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించి విజయం సాధించాలి

**పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ భవిష్యత్తు మార్గదర్శక తరగతులు**
**- షెడ్యూల్ట్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేసి విజయం సాధించాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం డివిజన్ పరిధిలోని వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్.ఎస్. సి కాలనీ, ఖమ్మం నందు "ప్రేరణ భవిష్యత్తు మార్గదర్శక తరగతులు" నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ హాజరయ్యారు. అతిథులుగా ఖమ్మం డివిజన్ ఏ.ఎస్. సి.డి.ఓ . ఏ.శ్రీలత, ఎన్ . ఎస్.సి కాలనీ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.శంకర్ రావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులందరూ తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యసాధన కొరకు నిరంతరం శ్రమించి గొప్ప పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ వసతి గృహాల్లో అనేక సదుపాయాలు ఉచితంగా కల్పిస్తున్నామని పదవ తరగతి విద్యార్థులకు ట్యూటర్స్ ని కూడా ఏర్పాటు చేశామని,పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు, ట్యూటర్స్ చెప్పే పాఠాలు, అన్నిటిని సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని పదో తరగతి లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి విద్యార్థులు ఏర్పరచుకోవలసిన మెలకువలను తెలియజేశారు. ఏ.ఎస్. సి.డి.ఓ.శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై భవిష్యత్తు మార్గదర్శక సూత్రాలను వివరించారు. వీరితోపాటు మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్, సైన్స్, హిందీ, సబ్జెక్టులలో నిపుణులతో విద్యార్థులకు పాఠాలను బోధించడం జరిగింది. ఖమ్మం డివిజన్ పరిధిలోని పదో తరగతి చదువుతున్న 152 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా, అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, సంక్షేమ అధికారులు ఎం. డి..అబ్దుల్ రావూఫ్, ఎస్.వెంకట్ రెడ్డి, కే.మురహరి,ఎం..రఖాన్సీరాణి,ఎన్.విజయ, ఎం..విజయలక్ష్మి, జీ.వినోద, ఎం. డి.అబ్దుల్ సత్తార్, ఎం..శ్రీధర్, ఎస్.డి.అన్వార్, ఆర్.నాగరాజు, ఓదెలు,బాలకృష్ణ, నాలుగో తరగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో బేబీ షవర్ పార్టీ , నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)ఖమ్మంలోని మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో టీవీ యాంకర్ శ్యామల చే బేబీ షవర్ పార్టీ సుమారు 300 మంది సంతానం పొందిన దంపతులతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిలు గా క్లినికల్ ఎంబ్రీయలాజిస్ట్ డాక్టర్ రాజేష్ ఏ .బి.వి.హాస్పటల్స్ డైరెక్టర్స్ డాక్టర్ ఆనంద్, డాక్టర్ భార్గవి, డాక్టర్ గీత హాసంత డాక్టర్ వెంకట్ ,రాజేష్ పాల్గొన్నారు.మొదటగా హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ వీరేశ్వర్ బండ్ల కి నివాళులు అర్పించారు. ఈ కార్యమానికి బేబీ షవర్ పార్టీ హ్యాపీ పేరెంట్స్ సుమారుగా 300 మంది పెషేంట్స్ హాజరయ్యారు .ఇంత మంచి కార్య క్రమాన్ని ఐ .వి.ఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ నీరజ ,సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల నేతృత్వంలో జరిగింది.ఈ సందర్భంగాడాక్టర్ నీరజ మాట్లాడుతూ,గడిచిన ఎనిమిది సంవత్సరములో ఎన్నోవేల మంది సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యాన్ని మాతృశ్రీ ద్వారా అందిచడం జరిగిందని తెలియచేశారు. పెషేంట్ వాళ్ళు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు ఇబ్బంది పడ్డామని చాలా డబ్బు ఖర్చు అయిందని,చివరి ప్రయత్నం గా మాతృశ్రీ హాస్పటల్ కి వచ్చామని డాక్టర్ నీరజ మేడం ని సంప్రదించాక మాకు సంతానం అందిందని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ డాక్టర్ నీరజ మేడం కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.అలాగే హైదరాబాద్ షాద్ నగర్ లో నూతన బ్రాంచ్ ని ఓపెన్ చేశారు. ఈ హ్యాపీ పేరెంట్స్ గ్రాండ్ పార్టీ లో డి ఎం ఓ లు భార్గవి ,దీప్తి హాస్పటల్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు

## రఘునాథపాలెం కెసిఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 17 రఘునాథపాలెం మండల పరిధి కెసిఆర్ కాలనీలో రఘునాథపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మందా బుచ్చిబాబు అధ్యక్షతన, కెసిఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గద్దెను నిర్మించి కాంగ్రెస్ పార్టీ జెండాను ఖమ్మం టౌన్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ, రెంట్యాల ప్రసాద్, తక్కెలపాటి భద్రయ్య, బోయిన వెంకటనరసయ్య, గుడిపూడి రామారావు, తాతా రఘురాం, మంగ్యా, నాగరాజు, ఉపేందర్, కృష్ణ, తులసియా, ఎస్కే గౌస్ బాషా, జాలాది శ్రీనివాసరావు, ఖమ్మం 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

వైరాసూర్యమేజర్ న్యూస్: వైరాకు చెందిన కొదుమూరి శ్రీనివాస తేజ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. చదువులో మొదటి నుంచి ప్రతిభ కలిగిన విద్యార్థి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు 461/470 మార్కులు సాధించాడు. కానీ దిగువ మధ్య తరగతి కుటుంబం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకుని మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. సంస్థ ప్రతినిధి గంధం భావన వెన్నెల 70 వేల రూపాయల చెక్కును శ్రీనివాస తేజకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చంద్ర తులసి, సింగు బద్రి, జయంత్, రంగా కమల్, తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**వైఎస్సార్ ఆదర్శ రైతులకు ప్రాణం పోస్తే..కేసీఆర్ తీసిండు**

**సీఎం రేవంత్రెడ్డి కి ప్రజావాణి లో వినతి పత్రం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కందగట్ల సైదులు కోరారు. హైద్రాబాద్ లోని ప్రజావాణి లో కలిసి వినతి పత్రం ను అందించారు.ఈ సందర్భంగా ఆదివారం నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..వ్యవసాయం ను పండుగ చేసేందుకు దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్రెడ్డి ఆదర్శ రైతుల వ్యవస్థ ను ప్రవేశపెట్టి వ్యవసాయం కు ప్రాణం పోశారని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ ఆ ప్రాణం ను తీశారని ఆరోపించారు. ఏడేళ్ల పాటు ఆదర్శ రైతులుగా అనేక సేవలు అందించినట్లు తెలిపారు. కేవలం రూ.1000 వేతనం తో రైతులకు,ప్రభుత్వం కు వారధిగా పని చేశామని పేర్కొన్నారు.కాంగ్రెస్ మ్యానిపెసో లో ప్రవేశపెటినటు గా వెంటనే తమన విధుల్లోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటరెడ్డి, పాపి రెడ్డి,షబ్బీర్ అలీ, గుండె